తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
09 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

**టీచర్స్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని , ఒక టీచర్ ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.

స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. మన



జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.



# ఆర్ ఓ, ఏఆర్ ఓ లకు శిక్షణ

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 దృష్ట్యా, గతంలో ఆర్ ఓ స్టేజి వన్ మరియు ఏ ఆర్ ఓ స్టేజ్ వన్ అధికారులకు ఫిబ్రవరి మాసంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, కానీ, ఈ మధ్యకాలంలో జరిగిన బదిలీలు మరియు పదవి విరమణ పొందిన సందర్భంగా కొన్ని మోడీఫికేషన్స్ అయినందున, వారి స్థానంలో నూతనముగా నియామకము కాబడిన రిటర్నింగ్ అధికారులు స్టేజ్ 1 మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ స్టేజి వన్ అధికారులకు, సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, లోకల్ బాడీస్ మరియు డీఈఓ, డిపిఓ హాజరయ్యారు.

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

**స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు.650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని అన్నారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





11

## యూరియా ఆందోళనలు మొదలైందే ఎమ్మెల్యే సొంత గ్రామంలో

## ఈ నెల 10,11 తేదిల్లో ఆర్జీ-2లో 54వ జోనల్ రెస్క్యూ పోటీలు

**రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



7

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు

**ఎన్‌హెచ్-44, సదాశివనగర్ లిమిట్స్ లో స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**

ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు నిబంధనలు ఉల్లంఘించిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చాలనాలు జారీ చేసిజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని.2024 ఆగస్టు వరకు జిల్లాలో మొత్తం 188 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 2025 ఆగస్టు వరకు వాటిని 145కి తగ్గించగలిగాం. దీని ద్వారా మొత్తం 22.9% తగ్గుదల నమోదైంది. అదేవిధంగా మరణాలు 197 నుండి 153కి తగ్గి 22.3% తగ్గుదల ఉన్నది. అలాగే గాయపడ్డ కేసులు కూడా 181 నుండి 173కి తగ్గగా, గాయపడిన వ్యక్తులు 355 నుండి 298కి తగ్గడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణలో గణనీయమైన



తగ్గుదల నమోదైంది. ఇది జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా చర్యల విజయాన్ని సూచిస్తూ, ప్రజల ప్రాణ రక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచిందన్నారు.రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు ప్రధాన కారణాలు ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు, హెల్మెట్ లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగంగా ప్రయాణించే వారిపై జరిమానాలు విధించడం అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సదాశివనగర్, ఎన్‌హెచ్-44 వద్ద అయ్యప్ప ఆలయం సమీపంలో స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించారు.జిల్లాలో మొత్తం మూడు స్పీడ్ లేజర్ గన్స్ వాహనదారుల వేగాన్ని నియంత్రించడం మిగతా 7లో

# జేఎన్టీయూ విద్యార్థుల ధర్నా రాస్తారోకో

## సిరిసిల్ల- కరీంనగర్ ప్రధాన రహదారిపై తీవ్ర ఉద్రిక్తత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**సిరిసిల్ల- కరీంనగర్ ప్రధాన రహదారి లోని వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జేఎన్టీయూ కళాశాలలో సరైన సౌకర్యాలు లేవని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తమను కళాశాల లోనికి అనుమతించడం లేదని ఆరోపిస్తూ సోమవారం ఉదయం విద్యార్థులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం జేఎన్టీయూ కళాశాల రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేయగా తాత్కాలికంగా అగ్రహారం డిగ్రీ కళాశాలలో తరగతి గదులు నడుస్తున్నాయన్నారు.కాలేజీలో మొత్తం ఎనిమిది తరగతులు మాత్రమే కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. ప్రాక్టికల్స్ కోసం కొండగట్టు జేఎన్టీయూకు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రోజు హాస్టల్ నుండి కాలేజీకి రావడానికి రోజు రెండు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఉందని అధికారులపై మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మండేపల్లి వద్ద గత ప్రభుత్వం స్థలం కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం అక్కడ కళాశాల నిర్మాణం చేయడం లేదని విద్యార్థులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న వేములవాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను ఎక్కడిక్కడ నిలువరించి ధర్నాను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇదిలా ఉండగా విద్యార్థుల అరెస్టుల విషయం తెలుసుకున్న బిజెపి, బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వారు హామి ఇచ్చారు.

# దరఖాస్తులకు సత్వరం పరిష్కారం చూపాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 8.(జనంసాక్షి)** ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖా స్తులకు తక్షణం పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులకు తక్షణం పరి ష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 154 దరఖాస్తులు వచ్చిన ట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డిఓ రాధా బాయ్, జెడ్పి సిఓ వినోద్ కుమార్, ఆర్డిఓ శేషాద్రి అధికారులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## చిత్రపటాలకు క్షీరాభిషేకం



**రుద్రంగి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రోడ్డుపై నుండి కుక్కల గండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్లు 57 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధుల మంజూరుతో కుక్కల గండి తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు,గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని,బిటి రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్ లకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి తో పాటు పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తాండవాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ బిల్లు అమలులో నిర్లక్ష్యం వద్దు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**బీసీల రిజర్వేషన్ల అమల్లోరాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు రాజకీయంగా పార్టీల లాబ నష్టాలకై ఆలోచించి, బిల్లుల అమల్లో నిర్లక్ష్యం చేయద్దని బీసీ సాధికారిత సంఘంఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలు రోజొక సమస్యను సృష్టిస్తూ విమర్శించుకుం టున్నారన్నారు .బీసీ సబ్ ప్లాన్,ఫీజురియంబర్స్మెంట్,మంత్రి వర్గంలో,నామినేటెడ్ పోస్టుల్లో బీసీ వాట అమలు చేయాలన్నారు.అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లులు 3 నెలలకంటే ఎక్కువ పెండింగ్లో ఉండొదన్నస ుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదన్నారు. ప్రజాసామ్య పద్ధతిలో ఎన్నుకోబడి, ప్రజల అభీష్టంతో అసెంబ్లీలో చేసిన తీర్మానాలను కేంద్రం ఆమోదించక పోవడం అప్రజాస్వామికమన్నారు.రిజర్వేషన్ల కాలయాపనతో ఎన్నికల సాగదీత,పూటకో మాటతో,బీసీలకు మొండిచెయ్యి ఇచ్చిన మోసం, కుట్రలు చేసిన బీసీలు క్షమించరన్నారు.పార్టీల పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.బిల్లుల మోక్షం కల్గకుంటే చివరి అస్త్రంగా బీసీలతో ఢిల్లీ దిగ్బంధం చేయాలన్నారు.కేంద్రంలో పెండింగ్లో ఉన్న రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం గురించి,కేంద్ర బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ గురించి పోరాడాల్సిన నేతలు వారి,వారి పార్టీల రాజకీయ భవిష్యత్ గురించి ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారేగాని రిజర్వేషన్ల అమలుపై దృష్టి కేంద్రీకరించక పోవడం చాల బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నున్న బీసీ సబ్ ప్లాన్ అమలు, ఫీజురియంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ బకాయిల చెల్లింపు,మంత్రి వర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో బీసీ వాట కేటాయింపుకై కృషి చేయకుండా,రాష్ట్రంలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు రోజోక సమస ్యను సృష్టిస్తూ,ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు .కేంద్ర ప్రభుత్వ పరిధిలో నున్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం,కేంద్ర బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖల గురించి ఉలుకు పలుకు లేదని,రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నున్న బీసీ సమస్యల పరిష్కారంలో కూడ రాష్ట్ర నేతలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని,బీసీ సమస్యల పరిష్కారం పట్ల చిత్త శుద్ధి కనబరచడం లేదని ఆయన ధ్వజమెత్తారు.బీసీ రిజర్వేషన్ బిల్లులను, ఆర్డినెన్స్ బిల్లులను గవర్నర్,కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదం తెలుపకుంటే,చివరి అస్త్రం పార్టీపరంగా రిజర్వేషన్లు జరుపడం ఒక్కటే మార్గమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేయడం సరైంది కాదని, పార్టీపరంగా రిజర్వేషన్లతో బీసీలకు రాజకీయంగా తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. తమిళనాడు తరహాలో ఎన్నికలు ఆలస్యమైన బీసీరిజర్వేషన్లను సాధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,అఖిలపక్ష నేతలను ఆయన కోరారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల పరిధిలోని బీసీ హక్కుల సాధనకై,రాజకీయాలకు అతీతంగా,బీసీలంత తక్షణమే ఒకే వేదిక నుండి ఒకే గొంతుకతో, ఉద్యమంకై నడంబిగించాలన్నారు.బీసీ హక్కుల సాధన ఉద్యమానికి సకలజనులు, కళాకారులు, రచయితలు ,కవులు,మేధా వులు,సామాజికవేత్తలు సంఘీభావంగా నిలవాలని నరేందర్ కోరారు.

# అసైన్డ్ భూములకు యజమాన్య హక్కులు కల్పించాలి ప్రభుత్వం సిపిఐ గూంటి వేణు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో సిపిఐ గుంటి వేణు మాట్లాడుతూ అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ యాజమాన్య హక్కులు కల్పించి ఆ ఆ భూములకు చట్టబద్ధత కోసం ప్రతి జిల్లాలో అసైన్డ్ కమిటీలను ప్రభుత్వం వేస్తుంది. పేదలు నిరుపేదలకు మాత్రమే ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలకు ఈ అసైన్డ్ భూములను గత కాంగ్రెస్ హయాంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచారు కానీ పూర్తిస్థాయిలో హక్కులు కల్పించకపోలేకపోవడం మూలంగా ఎప్పుడు వీలైతే అప్పుడు ప్రభుత్వం గుంజుకునే వెసులుబాటు కల్పించలేకపోవడం ప్రభుత్వం ఇవ్వాల్సిన అన్ని రకాల అవకాశాలు కల్పించలేకపోవడం మూలంగా వందలాది ఎకరాల భూములు పడవుగా ఉన్నాయి. కొన్నింటిని గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాలు ఎమ్మార్వో ఆర్డీవో రెవెన్యూ అధికారుల చేతివాటంతో కరుడుగట్టిన రాజకీయ నాయకులకు వేలాది ఎకరాలు దొంగ పట్టాలు చేసుకున్నారు ఈ భూముల పరిరక్షణ కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో అసైన్డ్ కమిటీల నిర్మాణం జరుగుతున్నది కమ్యూనిస్టు పార్టీ వామపక్షాలుగా భూమి లేని నిరుపేదలకు భూములు దక్కాలని పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీలే వాటి హక్కుల కోసం పోరాటం చేయాల్సింది కూడా కమ్యూనిస్టు పార్టీలే ఈ సందర్భంలో జిల్లాల ఏర్పాటు చేస్తున్న అసంట్ కమిటీలలో వామపక్షాలు ఉంటే పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కుల పరిరక్షణ కోసం ప్రజలకు పేదలకు దళిత సామాజిక వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతున్నది ముఖ్యంగా మన జిల్లాలో 50 వేలకు పైగా అసైన్డ్ భూములు ఉన్నాయి ఈ భూములన్నిటికీ యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో 24 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయి ఈ భూములను నమ్ముకున్న ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు సంబంధించిన కోటి మంది పేదలు ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నారు ఇలాంటి అసైన్డ్ భూములకు ఇతర రాష్ట్రాలలో యాజమాన్య హక్కులు కల్పిస్తూ చట్టాలు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో యాజమాన్య హక్కులు కల్పించడం పూర్తిగా న్యాయంగా ఉంటుంది ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అసైన్డ్ యజమాన్య హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు మీ విఫలమైతున్నాయి 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తే కోటి మంది పేదలు ఉపాధి పొందుతారు పూర్తిస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 50,000 ఎకరాల అసైన్డ్ భూమా హక్కులు కల్పించడం మూలంగా పేదలకు జీవనోపాధి కలుగుతుంది యాజమాన్య హక్కులు కల్పించే వరకు ప్రజలు జరిపే పోరాటానికి నేరుగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చేయాల్సిన అవసరం ఉన్నది ఈ ఉద్యమంలో అసైన్డ్ హక్కుల కోసం జిల్లా స్థాయిలో సదస్సులను ఏర్పాటు చేసి ఒక ఉద్యమ నిర్మాణం కమ్యూనిస్టు పార్టీ చేయబోతున్నది అన్నారు.

# బద్దెనపల్లి ఎంపిటిసి స్థానంలో ఓట్లను మార్చాలి



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 08(జనం సాక్షి).**బద్దేనపల్లి ఎంపిటిసి స్థానంలో అత్యధికంగా ఉన్న ఓట్లను మార్చాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి పార్టీల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం,బద్దెనపల్లి ఎంపిటిసి పరిధిలో పద్మ నగర్, ఇందిరమ్మ కాలనీ, కెసిఆర్ కాలనీ ఓట్లను చేర్చడం జరిగింది. దీనివలన మండలంలోని కాకుండా జిల్లాలోనే అత్యధిక ఓట్లు ఉన్న ఎంపిటిసి స్థానంగా మారింది. దీనివలన మాకు ఇబ్బందిగా మారిందని అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఐదు వేల ఓట్లు దాటితే రెండవ ఎంపిటిసి స్థానం చేయాలని నిబంధనలో ఉన్న మా ఎంపిటిసి పరిధిలో దాదాపు 5వేల 6 వందల ఓట్లు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఓటర్లను తగ్గించే ందుకు మరో ఎంపిటిసి స్థానం ఏర్పాటు చేయాలని లేదా ఇందిరమ్మ కాలనీ, కేసీఆర్ నగర్ కాలనీ ఓట్లను మా ఎంపిటిసి పరిధి నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిపిఐ నాయకుడు సోమ నాగరాజు, బద్దెనపల్లి మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ అంజయ్య, సిలివేరి నరసయ్య పాల్గొన్నారు.

## క్షత్రియ కాలేజీలో ఎన్ సి సి సెలక్షన్స్



**ఆర్మూర్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎన్ సి సి సెలెక్షన్స్ సోమవారం నిర్వహించారు.విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడానికి వివిధ దశలలో లిఖితపూర్వక పరీక్ష, రన్నింగ్ టెస్ట్, ఎత్తు, బరువు, బాడీ దృఢత్వం పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా 22 మంది ఎంపికయ్యారు.కళాశాల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఎన్ సి సి లో ఆసక్తి చూపడం చాలా ఆనందకరం.ఎన్ సి సి అనేది కేవలం శారీరక దృఢత్వాన్ని పెంపొందించే వేదిక మాత్రమే కాకుండా,క్రమశిక్షణ,సేవా భావం,దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంచే అద్భుతమైన అవకాశమని చెప్పాలి. ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నా రు.ఈ కార్యక్రమంలో అల్జాపూర్ గంగాధర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కట్కం శ్రీనివాస్, కళాశాల ఏవో నరేందర్, ఎన్ సి సి ఇంచార్జి బ్రిజేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుండాజీ శృతిన్, ఎన్సిసి విద్యార్థులు, ఎంపికైన విద్యార్థులనుఅభినందిస్తూ భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారీగా తగ్గించిన జిఎస్టి పన్ను

### ప్రధాన మంత్రికి ఫోటో కి పాలాభిషేకం



**గాంధారి, సెప్టెంబర్ 8 జనం సాక్షి**భారతదేశంలో కనీ విని ఎరగని రీతిలో జిఎస్టి పన్నును తగ్గించడంతో భారతదేశంలో వ్యవసాయరంగంలోనే కాకుండా మధ్యతరగతికి కావలసిన వస్తువులపైన పన్ను తగ్గించడంతో మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని గాంధారి మండల కేంద్రంలో బిజెపి నాయకులు, ప్రజలు, భారత ప్రధాని నరేంద్ర మోడి ఫోటో కు పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు, మాజీ అధ్యక్షులు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్, టౌన్ అధ్యక్షులు గంగి రమేష్, గిరిజన రాష్ట్ర నాయకులు మూజిరం నాయక్, మండల ఉపాధ్యక్షులు మాణిక్ రావు, మండల నాయకులు సంజీవ్, సాయిలు, సత్యం భీమయ్య, సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ లో మొదటి స్థానం

### గెలుచుకున్న వేములవాడ విద్యార్థులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ పోటీల్లో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రీష్మన్ బాబు, ఐశ్వర్య పోటీలో పాల్గొని రెండు ప్రథమ బహుమతులు గెలుచుకున్నట్లు పిడి హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పి రాజా రత్నం మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఒక లక్ష్యంతో మూడో రాష్ట్రస్థాయి కరాటే పోటీలో పాల్గొని మొదటి బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. హెచ్ ఎం,ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వీరిని అభినందించారు.



## రోడ్లపై గుంతలను పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

మంథని, (జనంసాక్షి) : మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గుంతలు పడిన పలుచోట్ల రోడ్డు మరమ్మత్తులు కమాన్ పూర్ మండల యువజన అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివ శంకరయ్య, మాజీ వార్డు మెంబర్ భీమరాజు, అల్లి సురేష్, బండ కొమురయ్య, మిడిదొడ్డి సుధాకర్, బాచి, అల్లి కొమురయ్య, సొప్పరి సంతోష్, గడ్డం రాజ మహేందర్, చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**నిజాంసాగర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మండలంలోని మల్లూరు గ్రామంలో విద్యార్థులచే గ్రామస్తులకు విద్యపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకునేలా గ్రామంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. నేటి బాలలే రే పటి పౌరులుగా మారాలంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో చదువుకోవాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా విద్యార్థులు బడి మానేసిన విద్యార్థులు ఉంటే తమ ఉపాధ్యాయ బృందానికి తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, మరియు ప్రైమరీ పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపితో రోగాలు నయం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** శస్త్ర చికిత్సలతో నయం కాని వ్యాధులు నేటి కాలంలో ఫిజియోథెరపీ వైద్యంతో శాశ్వతంగా దూరం కావచ్చని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో నిజామాబాద్ ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్ర చికిత్సల ద్వారా నయం కానీ వ్యాధులు ఫిజియోథెరపీ చేయడం వల్ల నయమవు తున్నాయన్నారు. ప్రపంచ ఫిజియోతెరపి దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి మున్నూరు కాపు సంఘం వరకు 2 కిలోమీటర్ల నడక చేపట్టారు.. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఫిజియోథెరపీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. శివకుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ అశ్విని, కోశాధికారి డాక్టర్ కీర్తి గుప్తా, ప్రగతి, తిరుమల ఫిజియోథెరపీ కాలేజీల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వంశీకృష్ణ, డాక్టర్ కళ్యాణ్, నిజామాబాద్ ఫిజియోథెరపీ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద కంటెనెర్ దగ్ధం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి సమీపంలో గల టోల్ ప్లాజా వద్ద ప్రమాదవశాత్తు కంటైనర్ లారీ సోమవారం దగ్ధమైంది. ఒకేసారి డిజీల్ ట్యాంక్ లో నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. హైదరాబాద్ నుంచి నాగ్ పూర్ కు కంటైనర్ లారీలో పార్సిల్స్ తరలిస్తున్నట్లు గుర్తించారు.డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయని స్థానికులు పేర్కొన్నారు.

## మెరుగైన వైద్యం కొరకు దాతల సహాయంకు ఎదురుచూపు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సుంచు దివ్య భర్త మల్లేశం వీరిథి కడుపేద బీద కుటుంబం సుంచు దివ్య కు క్యాన్సర్ రావడంతో గత నెల రోజుల నుండి హైదరాబాదులోని బసవ తారక హాస్పిటల్లో చేరి లక్షలు ఖర్చు పెట్టిన దివ్య ఆరోగ్యం బాగా కాకపోవడంతో హాస్పిటల్లో లక్ష రూపాయలు చెల్లించడానికి చేతిలో చిల్లి గవ్వలేక భార్య దివ్య ను కాపాడుకోవాలని తన భర్త మల్లేశం దాతల ఆర్థిక సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు. వీరిది రేక్కాడితే డొక్కా నిండని బీద కుటుంబం మెరుగైన వైద్యం కొరకు హాస్పిటల్లో లక్షల రూపాయలు అవసరమని తెలుపడంతో బిక్కుబిక్కుమంటూ రోధిస్తున్న కుటుంబం నిండు ప్రాణాన్ని కాపాడడానికి దాతలు ఎవరికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందించి దివ్య ప్రాణాలు కాపాడుదాం దాతలు ఆర్థిక సహాయం పంపించాల్సిన గూగుల్ పే ఫోన్ పే నెంబర్ 9908931337. సుంచు మల్లేష్. తల తోసిన సహాయం చేద్దాం నిండు ప్రాణాలను కాపాడుదాం

## అకాల వర్షాలకు విరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్దీకరణ



**గంభీరావుపేట సెప్టెంబర్ 08 (జనం సాక్షి):** గంభీరావుపేట మండలం లోని మల్లారెడ్డిపేటలో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు పారడంతో మల్లారెడ్డిపేట లోని వాగుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫా ర్మాలు కూలిపోవడ,ం కొన్ని కొట్టుకపోవడం జరగడంతో రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని, పొలాలకునీళ్లు పారించడానికి జనరేటర్లు పెట్టి బోర్లు బావుల నుండి మోటర్లు నడిపిస్తున్నావని దాని వలన మాకు చాలా డబ్బులు అవుతున్నాయని, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు కు రైతులు తెలపగా వెంటనే స్పందించిన సెస్ డైరెక్టర్ సోమవారం రోజున నూతన ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు.. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్ కుమార్ మల్లారెడ్డిపేట రైతులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జన్మదిన వేడుకలు



**బోధన్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నాయకులు నమిల్ల సాయి దాతృత్వంతో సోమవారం బోధన్ బిజెపి మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భోధన్ మండలలోని అమ్దాపూర్ గ్రామంలో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల అట్టాలు, ,పెన్నుల పంపిణీ కార్యక్రమంను నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. .అదేవిధంగా బోధన్ మండలం హంగర్గ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రాథమిక పాఠశాల యొక్క కలర్ లు తొలగిపోవడం వలన అట్టి కలర్ వేయించడానికి కు పెయింటింగ్ కోసం కలర్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మా రెడ్డి, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాజురె మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, మండలంలోని సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు అదేవిధంగా బూత్ స్థాయి అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మట్ ఇన్ఫోసిస్ సహకారంతో రిలీఫ్ కిట్ అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని వరద బాధిత కుటుంబాలకు సోమవారం కామారెడ్డి పట్టణంలోని ఇఎస్ఆర్ గార్డెన్స్ లో రామకృష్ణ మట్, ఇన్ఫోసిస్ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సోమవారం రిలీఫ్ కిట్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన అధిక వర్షాల కారణంగా వరదలు సంభవించి తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. వరద బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు రామకృష్ణ మట్ ముందుకు వచ్చి ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. సోమవారం కామారెడ్డి పట్టణంలో ఇన్ఫోసిస్ మరియు రామకృష్ణ మట్ వారి సహకారంతో ముంపు బాధిత కుటుంబాలకు 334 రిలీఫ్ కిట్స్ ను అందించడం జరిగిందని తెలిపారు. రిలీఫ్ కిట్లో బియ్యం, పప్పు, నూనె, సబ్బులు, పప్పులు, ఉప్పు, పసుపు తదితర నిత్యావసర సరుకులు, బ్లాంకెట్లు, దుప్పట్లు ఈ రిలీఫ్ కిట్ లో ఉన్నాయి.అదేవిధంగా ఈ నెల 9న మంగళవారం ఎల్లారెడ్డిలో వరద బాధిత కుటుంబాలకు 150 కిట్లను, బాన్సువాడలో 150 కిట్లను ఇన్ఫోసిస్ మరియు రామకృష్ణ మట్ సహకారంతో అందించడం జరుగుతుందని అన్నారు. ఆపద సమయంలో ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకుంటున్నందుకు రామకృష్ణ మట్ మరియు ఇన్ఫోసిస్ సంస్థకు జిల్లా ప్రజల మరింత మంది దాతలు ముందుకు వచ్చి వరద భాదితులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ, తహసీల్దార్ జనార్దన్, రామకృష్ణ మట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి)** : సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, జోనల్ స్థాయి అండర్ 17,14 పోటీలను మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ప్రారంభించారు. నాలుగు మండలాల క్రీడాకారులు దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, డి వై ఎస్ఓ అక్కపాక సురేష్, జోనల్ సెక్రెటరీ దాసరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టలపైన అవగాహన సదస్సు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** : సోమవారం సుల్తానాబాద్ మండలంలో తోగర్రై గ్రామంలోని గ్రామ సమైక్య సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, చైల్డ్ కౌన్సిలర్ డి. వెంకటస్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, మాదకద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం గురించి తెలియజేశారు. చైల్డ్ లైన్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పిసి పిఎన్డిటి,చట్టం, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం, అంగన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, షి టీం సేవలు మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ టి. అరుణ, వివో ఏ కె. మమత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చికితకు ఒలంపిక్స్ లో పథకం సాధించేలా పూర్తి శిక్షణ

## సీఎం రేవంత్ రెడ్డి



**ఎలిగేడు,సెప్టెంబర్ 08(జనంసాక్షి)** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళా గా రికార్డు సృష్టించిన సందర్భాన్ని పురస్కరించుకొని, పెద్దపల్లి వాసి అయిన చికిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా తనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు అభినందించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్స్ లో పతకం సాధించేలా చికిత కి ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచల రాజేందర్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**పిట్లం సెప్టెంబర్ 08(జనం సాక్షి)**ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండలం లోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఈరోజు మండల విద్యా వనరుల కేంద్రం లో వారి సేవలకు గాను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి శాలువ, మెమంటో తో సన్మాన పత్రం సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ గారు మాట్లాడుతూ వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న అందరూ పిల్లలను భావి పౌరులుగా తీర్చి దిద్దుతున్నారు అని, సమాజం లో ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనది అని ఈ సందర్భంగా గురువుల గురించి చాల చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు , వివిధ పాఠశాల ల టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు,యూరియా ఇవ్వని చేతగాని ప్రభుత్వాన్ని గద్దె దింపండి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి)** : రైతులకు కనీసం ఒక్కయూరియా బస్తా ఇవ్వని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డినీ వెంటనే గద్దె దింపాలని, నైతిక బాధ్యత వహించి సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని పెద్ద పల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బి ఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఐబి గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఇంచార్జ్ తాసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు జూపల్లి సందీప్ రావు, కోట వీణ రాజ మల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు వంగల తిరుపతిరెడ్డి, గంట రాములు యాదవ్, తానుపర్తి మోహన్రావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మాజీ కౌన్సిలర్ కుకట్ల గోపి, అనుమాల బాపూరావు, మాజీ ఎంపీటీసీ తిప్పారపు దయాకర్, పురం రమణ, యూత్ మండల ప్రెసిడెంట్ గుడుగుల సతీష్, మైలారం నారాయణ, కోడం అజయ్, మొలుగురీ అంజయ్య గౌడ్, కొయ్యడ గొట్టం కాంపల్లిరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పిప్రి గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

## ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**ఆర్మూర్,సెప్టెంబర్ 8(జనంసాక్షి):**ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో గౌడ కులస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్న విడిసి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పిప్రి గౌడ కులస్తులు మాట్లాడుతూ గౌడ కులవృత్తిపై,కల్లు దుకాణాలపై నిషేధాన్ని విధించడం,గౌడ కులస్తులకు సంబంధించిన డ్రింకింగ్ వాటర్, చికెన్ సెంటర్,చాయ్,టిఫిన్ సెంటర్, కిరాణా దుకాణాలకు రాకుండా లోలోపలే ఆంక్షలు విధించి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. గ్రామంలోని 54 గౌడ కుటుంబాలను గత వారం రోజుల క్రితం నుండి సామాజికంగా బహిష్కరించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.పిప్రి గౌడ కులస్తుల సమస్యను పరిష్కరించాలని సిఐ సత్యనారాయణ గౌడ్ కి ఫిర్యాదుతో తెలిపారు. సానుకూలంగా స్పందించిన సీఐ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పినట్లు గౌడ కులస్తులు తెలిపారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**బోధన్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి )** : బోధన్ లో మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకుని సోమవారం ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్బంగా ముస్లిం సోదరులు ఈ పండగను జరుపుకుంటారు. బోధన్ రజాయ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగించారు. గత మూడు రోజుల క్రితమే పండగ సందర్బంగా ర్యాలీ నిర్వహించాల్సి ఉండగా.. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్బంగా ఈ ర్యాలీ వాయిదా వేసి, సోమవారం కొనసాగించారు. ఈ ర్యాలీ పట్టణంలోని రెంజల్ బేస్ లోగల సయ్యద్ షా జలాల్ బుఖారి దర్గా నుండి ప్రారంభం అయి పట్టణంలోని ప్రధాన వీధులగుండా అంబేద్కర్ చౌరాస్తాకు చేరుకుంది. అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసిన సమావేశం లో పలువురు మత పెద్దలు మొహమ్మద్ ప్రవక్త గురించి, ఆయన చూపిన మార్గం పై వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోయిన్ రజ,అలీమ్ రజ, కలీం, బాకీ, హమీద్, తో పాటు ముస్లీమ్ పెద్దలు యువకులు పాల్గొన్నారు., బోధన్ ఏసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, సిబ్బందితో కలిసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.



# కరాటే పోటీల్లో మెరిసిన ప్రగతి విద్యార్థులు

**రాయికల్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు మరియు కరాటే పోటీల్లో రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో పాల్గొన్న కడకుంట్ల సాత్విక్, స్తంభం పావని, చిలివేరి సమన్వి, బూర్గుల శ్రీకృతి, చిలివేరి విహాన్, మిసారీ అద్భుత క్రీడాస్ఫూర్తి ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. తమ కఠోర శ్రమ, క్రమశిక్షణ, క్రీడాపట్ల చూపిన ఆసక్తితో విజయం సాధించిన విద్యార్థులను పోటీ నిర్వాహకులు,కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, “చదువుతో పాటు విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభావేదికలలోనూ రాణించడం ఎంతో గర్వకారణం.ఈ విజయాలు వారికి భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి” అని పేర్కొన్నారు.అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రగతి విద్యార్థులు ప్రతీ రంగం లోనూ ప్రతిభను కనబరుస్తుండడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విజయంపై సంతోషంవ్యక్తంచేస్తూ,పిల్లల కృషికి ప్రశంసలు కురిపించారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** ఆర్జి త్రీ పరిధిలోని ఓసిపి వన్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కే ఎల్ ఎన్ వి ప్రసాద్ మనుమడు చిరంజీవి అద్విత్ పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేదలకు సహాయం చేయాలన్న సదుద్దేశంతో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లద్నాపూర్ లోని నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సోమవారం సాయంత్రం అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. ఇట్టి కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఉన్నవారికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఇలాంటి పంపిణీ సామాజిక బాధ్యతను తెలియజేస్తుంది, సమాజంలో సహకార భావన పెంచుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేరగోని సంతోష్,రాజశేఖర్ రెడ్డి, గంది శ్రీను, మండ సురేష్, శ్రీకాంత్ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి సేవలు అపూర్వం




**గోదావరిఖని, జనంసాక్షి :**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ బంగారి రాజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సభ పురస్కరించుకొని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్ర పటానికి పూలుజల్లి నివాళు లర్పించారు.ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఎఐఎస్ఎఫ్‌లో పని చేసినప్పుడు సురవరం సుధాకర్ రెడ్డితో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని ఆయన ద్వారా స్ఫూర్తి పొందినానని తెలిపారు.సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి 1942 మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుప ల్లిలో జన్మించి 1957 కర్నూల్ మున్సిపల్ స్కూల్‌లో చదువుతు న్నప్పుడు చాక్‌పీస్, బ్లాక్ బోర్డ్ల గురించి ఆందోళన చేసినాడని, చిన్నప్పటి నుంచే కమ్యూనిస్టు భావాలు ఉండి విద్యార్థి దశలో ఎన్నో ఉద్యమాలు చేపట్టి 1960 లో కర్నూల్ ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా పని చేశారు.1965 లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బి చదివి,1966లో ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ 1969 లో పార్లమెంట్ ముందు18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించాలని భారీ ప్రదర్శన చేపట్టినాడని,1974లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్నాడు.1984 లో రెండుసార్లు ఎంఎల్ఏగా సిపిఐ తరపున కొల్లాపూర్ నుంచి 1994లో కర్నూల్ జిల్లా డోన్ నియోజకవర్గం నుండి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయినారు.1998, 2004లో రెండుసార్లు నల్గొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2012,2018,2015 మూడుసార్లు సిపిఐకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకాబడిన వారిలో చంద్ర రాజేశ్వర్‌రావు తరువాత రెండవ వ్యక్తి సురవరం అని పేర్కొన్నారు.ఈయన అమెరికా,రష్యా, ఇటలీ, ఫ్రాన్స్ లాంటి విదేశ కమ్యూనిస్టుపార్టీ సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు.కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో భూ పోరాటాలు చేసి నిరుపేదలు భూమి పంచిన మహనీయుడు.ఈయన జీవితాంతం బడుగు, బలహీన వర్గాల గురించి ఆలోచించి ఎన్నో వ్యాసాలు రచించి, వామపక్ష భావాలను దేశ వ్యాప్తంగా చాటి చెప్పారని.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతో మందికి సహాయపడినారని,చివరకు 2025 ఆగస్టు 22 న అనారోగ్య కారణాల వలన తుది శ్వాస వదిలి తన కళ్ళు ఎల్.వి.ప్రసాద్ కు దానం చేసిన ప్రపంచానికి దాతృత్వం చాటి చెప్పారని.తాను నమ్మిన సిద్ధాంతం కొరకు పాటుపడి ఇతర రాజకీయ పార్టీలతో అభిమానించ బడినవారని.వారి కుటుంబ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారని,ఈయన దేశానికి చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర జరపడం గొప్ప విషయం అని చెప్పారు.సమావేశంలో కొట్టే మల్లయ్య,ఎం.రాజనర్సు, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్,చుక్కల నర్సయ్య, ప్రతాప్‌సింగ్, వెంకటరెడ్డి, సత్యనారాయణ,సర్జిత్‌సింగ్, బాల్ రెడ్డి తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ఎస్ జి ఎఫ్ అండర్ 14,17 బాలికల కబడ్డీ, ఖో ఖో వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహ దారుఢ్యానికి దోహదపడుతాయని అన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి అర్చరి పోటీలలో పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్ మెడల్ సాధించడం మనకు గర్వకారణం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థు లంతా మీకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని రాణించాలని అన్నారు .జోనల్ స్థాయి పోటీలలో సత్తా చాటిన సుల్తానాబాద్ మండలం సుల్తానాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, జట్లు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటాయి.ఈ కార్యక్రమంలో గౌట్ హైస్కూల్ పాఠశాల హెడ్మాస్టర్ రత్నాకర్ రెడ్డి, రాజ్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, వివిధ మండలాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, వెంకటలక్ష్మి, హరికృష్ణ, రాజేందర్, విష్ణు, శ్రీకాంత్, శ్రీనివాస్, సత్యం, శివ, అజ్జు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విజ్ఞాన్ మంథన్ బ్రోచర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కలెక్టర్ చే విద్యార్థి విజ్ఞాన్ మంథన్ బ్రోచర్ ఆవిష్కరణ చేశారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చేతుల మీదుగా జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్షకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరణ వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.విద్యార్థులు పరిశోధన మరియు ప్రయోగాల్లో రాణించేలా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పేరుతో జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది.కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమాచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షను ఎన్ సి ఇ ఆర్టి ఎన్ సిఎస్ఎం, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షకు దేశంలోని ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న వారికి ఈ పరీక్షకు అవకాశం ఉందని ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి భారతదేశ ప్రముఖ పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్ ,స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విజ్ఞాన్ మంథన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మిని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక జీఎం కాలనీ కంపెనీ క్వార్టర్స్‌లలో నివసిస్తున్న కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత సూపర్ బజార్..పరిసర ప్రాంతంలో మినికమ్యూనిటీ హాల్ నిర్మాణ స్థల ప్రతిపాదన కోసం మినికమ్యూనిటీ హాల్ నిర్మాణ అంచనా వ్యయం గురించి అధికారులు, గుర్తింపు సంఘం యూనియన్ ప్రతినిధులతో సోమవారం సందర్శించారు.ఈ స్థల పరిశీలనలో ఆర్జీ-1 అధికారులు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఎస్ఈ (సివిల్) వసంత్‌కుమార్, ఏఐటీయుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, మహేష్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ప్రకాష్ రావు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించారు. వారి వెంట రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఆకుల నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండల ఓటరు తుది జాబితా వెల్లడి



**వీణవంక సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని వివిధ గ్రామాల ఓటర్ జాబితాను అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలోపరిశీలించి తుది జాబితానుసోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ ఆధ్వర్యంలో ఓటర్ ముసాయిదపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో14 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు.అలాగే ఓటర్లు 42,981మంది ఓటర్లు నమోదు అయ్యాయని వీరిలో పురుషులు 20954, మహిళా ఓటర్లు 22026, ఉన్నారని.ఇతరులు1.ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల రాజకీయ నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్, పోతుల నరసయ్య,పర్లపల్లి రమేష్, సంపత్ తోపాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లాలో ఉపాధ్యా యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు అదేవిధంగా వారిని మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా సన్మానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కేటగిరీల్లో కలిపి మొత్తం 40 మందిని ప్రకటించామని, 5వ తేదీ సెలవు దినం కావడంతో మంగళవారం అవార్డులను ప్రదానం చేయనున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఉదయం 11 గంటలకు కార్యక్రమం ఉంటుందని, ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో హరిచరణ్ (కుకునూరు, వేల్పూర్), సురేష్ కుమార్ (డొంకేశ్వర్) రవీందర్ (మామిడిపల్లి), రాంప్రసాద్ (కోనాపూర్,కమ్మర్పల్లి). స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో రాజశేఖర్ (ఏర్గట్ల, జెడ్పీహెచ్ఎస్), మల్లేష్ (రెంజర్ల జెడ్పీహెచ్ఎస్), శ్రీనివాసరాజు (టీజీఎంఎస్, బాల్కొండ), శ్రీనివాస్ (బాల్కొండ జెడ్పీహెచ్ఎస్), ప్రశాంత్ కుమార్ (బాల్కొండ జెడ్పీహెచ్ఎస్), ఎన్.శ్రీనివాస్ (మెండోరా, జెడ్పీహెచ్ఎస్), గణేష్ (ఆలూర్ జెడ్పీహెచ్ఎస్) స్రవంతి (ఆర్మూర్, కేజీబీవీ), సయ్యద్ అబ్దుల్ నహీం (నీలా జెడ్పీహెచ్ఎస్), గంగాధర్ (కుకునూర్ జెడ్పీహెచ్ఎస్), సుజాత (ముచ్కూర్ జెడ్పీహెచ్ఎస్), లక్ష్మీనారాయణ (ఎడపల్లి జెడ్పీహెచ్ఎస్), సాయిలు (డొంకేశ్వర్ జెడ్పీహెచ్ఎస్), స్వప్న (డిచ్పల్లి జెడ్పీహెచ్ఎస్). ఎస్జీటీ కేటగిరీలో శివకుమార్ (శివతండా, నవీపేట్), పెద్ది రమణ (కుర్నాపల్లి, ఎడపల్లి), ఎస్కే అబ్దుల్ (వెల్మల్, నందిపేట్), ప్రవీణ్ కుమార్ రెడ్డి (గుంజిలి, మాక్లూర్), శ్రీనివాస్ (మోతె, వేల్పూర్), విజయలక్ష్మి (నాగపూర్, నవీపేట్), రాజు (ఇసాపల్లి, ఆర్మూర్), సునీత (ఆర్మూర్), వెంకటేశ్వర్లు (బర్దిపూర్, బోధన్) శ్రుతిమ (శ్రీరాంపూర్, బాల్కొండ), అల్లాపుద్దీన్ (ఫతేపూర్, సాలూరా), నరేంద్ర శేఖర్ (బాగేపల్లి, రెంజల్). అదేవిధంగా ప్రత్యేక అవార్డులను శంకర్ (బోర్గాం, మోపాల్), సాయన్న (ఖిల్లా జీహెచ్ఎస్), హఫీజుద్దీన్ (బెజ్జోరా, భీమ్గల్), ఆదిల్ అహ్మద్ (నిజాం కాలనీ, నిజామాబాద్), శ్రీనివాస్ (చౌటుపల్లి, కమ్మర్పల్లి), కిషన్ (నారాయణపేట్, జక్రాన్పల్లి), శ్రీనివాస్ (వేంపల్లి, ముప్కాల్), సునీత (నాలేశ్వర్, నవీపేట్), సుజాత (పులాంగ్ నిజామాబాద్), రమేష్ (మానవతా సదన్, కేర్టేకర్) లను ఎంపిక చేసినట్లు డీఈవో తెలియజేశారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరము, కామారెడ్డి నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం 41 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్. ఆశిష్ సంగ్వాన్,, శాసన మండలి సభ్యులు సి హెచ్. అంజి రెడ్డి బాన్సువాడ సబ్ కలెక్టర్. కిరణ్మయి జిల్లా అదనపు కలెక్టర్. చందర్ నాయక్, గ్రంధాలయ చైర్మన్.మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి ఆర్.డి.వో. వీణ, జిల్లా విద్యాశాఖ అధికారి, కామారెడ్డి. ఎస్. రాజు మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ చందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సోమవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే రెండు రోజులు జిల్లాలో వర్షాలు పడే సూచన ఉంది కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రేషన్ కార్డు అప్లికేషన్స్ డిస్పోజ్ చేయాలని సూచించడం జరిగింది. గ్రామ పాలన అధికారులకు రేపటి లోగా విలేజ్ లు అలాట్ చేయడం జరుగుతుంది వారికి రేషన్ కార్డు వెరిఫికేషన్ మరియు భూ భారతి అప్లికేషన్స్ వెరిఫికేషన్ కొరకు వాడుకోవాలని సూచించారు.

# ప్రజా పాలకులకు పాలాభిషేకం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎనలేని కృషి ద్వారా మంజూరు



కథలాపూర్,సెప్టెంబర్ 8 (జనం సాక్షి)తమ చిరకాల కలను సాకారం చేసేందుకు నిధులు మంజూరు చేసిన ప్రజా పాలకులకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, కలిగోట గ్రామం నుండి లొంకా రామన్నపలితండా వరకు రోడ్డు నిర్మాణానికై 5,కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు అయినా సందర్భంగా సోమవారం రోజున కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ దంపతులు మాట్లాడుతూ పోతారం మరియు తండా వాసుల చిరకాల కోరిక కలిగొట నుంచి లొంక రామన్న తండాకు రోడ్డు అని అట్టి రోడ్డు నిర్మాణానికై 5 కోట్ల 30 లక్షలు రూపాయలు స్థానిక శాసనసభ్యులు %ల% ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎనలేని కృషి ద్వారా మంజూరు కావడం జరిగిందని, ఇట్టి నిధుల మంజూరుకు సుముఖత చూపి తమ చిరకాల కోరికను నెరవేర్చినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అలాగే ఇందుకు ప్రత్యేకంగా చొరవ చూపినటువంటి స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గార్ల చిత్రపటాలకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరు మీది పెద్ద మనషులు కల్లూరి మల్లేష్ యాదవ్ చీరవేణి రెడ్డి గొల్లం రమేష్ నాగుల భూమాగంగారం గౌడ్ పాలేపు నారాయణ ఇంద్రాల రాము సిరికొండ రాములు పడకంటి మహేందర్ ఉంబరవేణి మల్లయ్య మరియు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## తండ్రిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు మరియు 10,000/- రూపాయల జరిమానా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)నేరం చేస్తే జైలు జీవితం అనుభవించాల్సిందేనని ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అన్నారు. 2021 మార్చి 16 ఫిర్యాదురాలు అమతి బోయిని కవిత 34 భూపల్లి గ్రామం, మిడిదొడ్డి మండలం, సిద్దిపేట జిల్లా తన తండ్రి అయిన జన్కంపల్లి విట్టల్ జలాలపూర్ గ్రామం, నాగిరెడ్డిపేట మండలం ఇద్దరు కుమారులు ఉండగా, ఒకే ఇంట్లో వేరువేరుగా నివసిస్తున్నారు. ఫిర్యాదురాలి అన్న కొడుకు ఫోన్ ద్వారా తెలియజేసిన ప్రకారం 2021,మార్చ్ 15 రాత్రి అన్నం విషయంలో గొడవ జరిగి, ఫిర్యాదురాలు తమ్ముడు అయిన జన్కంపల్లి సంగమేశ్వర్ తన తండ్రిని చెంపపై కొట్టి రేపటి వరకు నీ అంత చూస్తాను అని హెచ్చరించాడని మరునాడు ఉదయం 6.00 గంటల సమయంలో దూలానికి ఉరేసుకొని చనిపోయినట్టు తెలుపగా, ఇట్టి విషయంలో వెళ్లి చూసే సరికి తన తండ్రిని చంపి, రుమాలు కట్టి దూలానికి ఉరేసుకున్నట్లుగా ఉన్నది. తరచూ కూడా అతను తండ్రికి అన్నం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవాడని, ఈ నేపథ్యంలో సంగమేశ్వర్ తన తండ్రిని చంపి, రుమాలు కట్టి దూలానికి ఉరేసుకున్నట్లుగా చిత్రీకరించాడని ఫిర్యాదు ఇవ్వగా, నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారుకేసు వివరాలు:మృతుడు విఠల్ వృద్ధాప్యం వల్ల స్వయంగా పనులు చేసుకోలేకపోవడంతో, అతని బాగోగులు చూసుకోలేక నిందితుడు మృతుని చిన్న కుమారుడు జన్కంపల్లి సంగమేశ్వర్ తన తండ్రిని చంపాలని నిర్ణయించుకున్నాడు 2021 మార్చి 16. తెల్లవారుజామున తన తండ్రి విఠల్ గాఢ నిద్రలో ఉండగా, రుమాలు తీసుకొని అతని మెడ చుట్టూ బిగించి లాగడంతో కొంతసేపటికి ప్రాణం కోసం పోరాడి మృతి చెందాడు. అనంతరం నిజాన్ని దాచిపెట్టేందుకు, అదే రుమాలు మెడకు కట్టి దూలానికి వేలాడదీసి ఆత్మహత్యగా కనిపించేలా చిత్రీకరించాడు.ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టు చేసి అనంతరం కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సిహెచ్ వర ప్రసాద్ నిదింతునికి జీవిత ఖైదు మరియు 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ టి.రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి ఎలారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రాజశేకర్, నాగిరెడ్డిపేట్ యస్ఐ రాజయ్య, ప్రస్తుత ఎలారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట్ యస్ఐ భార్గవ గౌడ్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వరు రెడ్డి సీడీఓ సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం :డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడవాలి



పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, డిప్యూటీ తాహాసిల్దార్ రవికాంత్, ఎస్ఐ అరుణ్ కుమార్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో ఉత్తమమైనదని తెలిపారు. విద్యార్థి ఒక రోజులో అధిక సమయం పాఠశాలలోనే గడపడం జరుగుతుందని, అటువంటి విద్యార్థులను ఉత్తమమైన భవిష్యత్తు అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకుంటూ, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందు తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులపై నిఘా ఉంచాలని, విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు గురయ్యే అవకాశం ఉందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విషయాలు చెబుతూ మంచి భవిష్యత్తు అందించాలని సూచించారు. విద్యార్థులకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని, చెడు అలవాట్లకు గురైతే కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. తదనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని, ఉపాధ్యాయ వృత్తి నిర్వహణ పట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




మంథని, (జనంసాక్షి) : క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల 69వ జోనల్ పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలో క్రీడా స్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ క్రీడాస్థలాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. అలాగే హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీ కూడా స్థాపించారని అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో ఒలంపిక్ పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తు%ే%దని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, క్రీడలలో పాల్గొనడం ద్వారా, ఆనందం, ఉత్సాహం, సంతృప్తి వంటి సానుకూల భావోద్వేగాలు కలుగుతాయని అన్నారు. క్రీడలు ఆడటానికి శ్రద్ధ, అప్రమత్తత అవసరం, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ పోటీల్లో 26టీములు పాల్గొనగా, బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్,మాజీ సర్పంచ్ వోద్నాల శ్రీనివాస్, మండల విద్యాధికారులు దాసరి లక్ష్మీ, హరిప్రసాద్, జోనల్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్, పిడిలు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న మాంటిస్సోరి స్కూల్, సుధాకర్ పెట్రోల్ బంక్

# యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టులో కేసు వేశాను

కరీంనగర్ సీపీ కి విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిసెట్టి రాజేష్ గౌడ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** హుజురాబాద్ పట్టణం నడిబొడ్డున్న వేలాది మంది విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం, సుధాకర్ పెట్రోల్ బంక్ యాజమాన్యాల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిసెట్టి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ నగరంలోని మాంటిస్సోరి స్కూల్, సుధాకర్ పెట్రోల్ బంక్‌లు పక్కపక్కనే ఉన్నాయని ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే స్కూల్‌లో చదువుతున్న వేలాది మంది పిల్లల ప్రాణాలకు అపాయముందని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, అగ్నిమాపకశాఖ, సివిల్ సప్లై శాఖల అధికారులకు గతంలో ఫిర్యాదులు చేశామన్నారు. స్కూల్‌కు చెందిన బస్సు ఒకటి ఇటీవల మంటలు అంటుకున్నాయని స్థానికులు చూసి తొందరగా అప్రమత్తం అవడం వల్ల పెద్ద నష్టం తప్పిందని, ఆ రోజు స్కూల్ లేదని ఒకవేళ ఉండి ఉంటే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి పెట్రోల్ బంక్ వరకు వస్తే ఊహించని అతిపెద్ద ప్రమాదం జరిగేదన్నారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో హైకోర్టులో ఈ అంశం పై కేసు వేశానని అన్నారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు కరీంనగర్ సీపీ కి ఈ విషయం పై విచారణ జరుపాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీసు అధికారులు లోతుగా ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గకుండా విచారణ జరిపి పిల్లల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిజాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిసెట్టి రాజేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన నాయకులు సతీష్, ప్రణయ్, ప్రదీప్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు

కొరకు పనిచేస్తున్నవి.అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను గుర్తించి జరిమానాలు విధించి క్రమంగా వారి వాహణముల వేగనియంత్రణ చేయడం, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన ఉద్దేశం. ఇకపై ఈ లేజర్ గన్స్ జాతీయ రహదారి , జాతీయ రహదారి 44 మరియు161 రాష్ట్ర రహదారులపై ఉంచుతామని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాన్ని, మీ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోండి అని జిల్లా పోలీసు శాఖ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ న్నామన్నారు.

### స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో



**ముస్తాబాద్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని ఎంపీడీవో లచ్చులు తెలిపారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల అభివృద్ధి అధికారి లచ్చులు స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 513 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 13 ఎంపిటిసి ,1 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు నున్నాయని, మండలంలో 38,500 ఓటర్లు 75.పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు. ఒక పోలింగ్ .ఒక మేజర్ గ్రామ పంచాయతీ 3 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని ఎంపీడీవో లచ్చులు తెలిపారు.

# పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయ ను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సెప్టెంబర్ 5 హైదరాబాద్ శిల్పారామం లో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు సన్మానం చేయడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహా గ్రామైక్య డి. విజయ ను సీఎం సన్మానించారు.అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024 లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం అందించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డు



స్వీకరించిన మహిళా సంఘం ప్రతినిధికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ కాలిందిని, అడిషనల్ డి.ఆర్డి.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన వి. గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ సూచించారు.జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఏ. పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని, తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10,11 తేదిల్లో ఆర్జీ-2లో 54వ జోనల్ రెస్క్యూ పోటీలు

-రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** సింగరేణి 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు ఈ నెల 10,11 నిర్వహిస్తున్నట్లు రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం రెస్క్యూ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగా ఈ వార్షి సంవత్సరంలో ఈ నెల 10,11 తేదిల్లో రెస్క్యూ స్టేషన్ ఆవరణలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా సంస్థ సీఅండ్ఎండీ ఎన్. బలరాంనాయక్, డైరెక్టర్లు, డీడీఎంఎస్ ఉమేష్ సవార్కర్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. సంస్థ అనుకోని ప్రమాదాలు జరిగినపుడు సంస్థ ఆస్తులను, కార్మికుల ప్రాణాలను కాపాడటంలో రెస్క్యూ పాత్ర ఎంతో ఘననీమైందన్నారు. రెస్క్యూ సభ్యుల ప్రతిభను వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహించి వీరిని అంతర్జాతీయ పోటీలకు సెలెక్టు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, రెస్క్యూ సూపరిండెంట్ జీ. రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరులో.. చిన్నారి గుండె రంధ్రం మూసివేత

**○కాపాడిన మూడేళ్ల చిన్నారి ప్రాణాలు ○మెడికవర్ హాస్పిటల్ వైద్య నిపుణులు**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** మూడు ఏళ్ల చిన్నారికి శస్త్ర చికిత్స లేకుండానే అరుదైన గుండె ప్రొసీజర్ నిర్వహించి రంధ్రం మూసివేసి పాప ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు కాపాడారు. నిజామాబాద్ లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మరో ప్రాణరక్షక విజయాన్ని నమోదు చేశారు. కేవలం మూడు సంవత్సరాల చిన్నారి గుండెలో ఉన్న రంధ్రాన్ని (పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్ – పీడీఏ) ఎటువంటి శస్త్రచికిత్స చేయకుండా, ప్రత్యేక పరికరం (డివైస్ క్లోజర్) సహాయంతో విజయ వంతంగా మూసివేశారు. ఈ విధానం నిజామా బాద్ లో తొలిసారిగా అమలు చేయబడటం విశేషం. ఈ చికిత్సను సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ సదానంద రెడ్డి, డాక్టర్ సందీప్ రావు విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టర్ సదానంద రెడ్డి మాట్లాడుతూ పుట్టిన వెంటనే సహజంగా మూసుకుపోవాల్సిన చిన్న రక్తనాళం మూసుకు పోకపోతే దానిని పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్ (పీడీఏ) అంటారు. దీని వల్ల పిల్లల్లో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు, గుండెపై భారం వంటి సమస్యలు వస్తాయి. గతంలో దీని కోసం ఓపెన్ హార్ట్ సర్జరీ మాత్రమే ఉండేది. అయితే ఇప్పుడు డివైస్ క్లోజర్ పద్ధతితో శస్త్రచికిత్స అవ సరం లేకుండానే సురక్షితంగా చికిత్స చేయవచ్చు. రోగి త్వరగా కోలుకోవడంతో పాటు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గుతాయి, అని వివరిం చారు. డాక్టర్ సందీప్ రావు మాట్లాడుతూ ఈ విజయం నిజామాబాద్ లోనే అధునాతన గుండె చికిత్సలు అందుబాటులో ఉన్నాయని నిరూ పిస్తోంది. మా ఆసుపత్రిలో నలుగురు అనుభవజ్ఞు లైన కార్డియాలజీ నిపుణులు గుండె సంబంధిత అన్ని రకాల చికిత్సలను అందిస్తున్నారని తెలి పారు. ఈ అరుదైన చికిత్స ఫలితంగా చిన్నారి పూర్తిగా ఆరోగ్యవంతమైందని వైద్యులు వెల్లడిం చారు. ఇది మెడికవర్ ఆసుపత్రి వైద్యుల నైపుణ్యా నికి, సేవాభావానికి నిదర్శనమని అన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**వేములవాడ గ్రామీణం, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** వేములవాడ గ్రామీణ మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను విద్యాధికారి లోకిని కిషన్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. విధులలో ఉత్తమ సేవ కనబరిచిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ పురస్కారాలు అందజేశారు. ఈ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామీణ మండలాధికారుల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ అబుబాకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంథని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ



**మంథని, (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

## 024-25 విద్యా సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 8 జనం సాక్షి..** మండలంలోని గోపాల్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల యందు సీతారాల మనోజ్ (547/600) ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి మనోజ్ తల్లిదండ్రులు గోలిలింగాల గ్రామానికి చెందిన జ్యోతి రమేష్లకు గోర్తి ఈశ్వర ట్రస్ట్ తిరుపతి రెడ్డి,ఎం.మూర్తి, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్లు 15వేల,,రూపాయల చెక్కును విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా సాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

**సదాశివ నగర్ సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** కల్వరాలు ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానో పాధ్యాయురాలు శ్రీమతి సుజాత మేడం గారు, ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని శ్రీమతి శైలజ మేడం గారు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకోవడం పాఠశాల సమాజానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజు , మండల విద్యాధికారి యోసెఫ్ , కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు, సహచర ఉపాధ్యాయులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు అందుకోవడంలో తన అంకితభావం, కృషి, విద్యార్థుల పట్ల చూపిన శ్రద్ధ ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలుస్తున్న సుజాత మేడం గారి విజయంపై పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రిని కలిసిన ఈరావత్రి రాజశేఖర్



**ఆర్మూర్,ఆగస్టు 8(జనంసాక్షి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎమ్మెల్యేగా వరుసగా ఏడు సార్లు గెలిచిన మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. రాజకీయ అరంగేట్రం చేయనున్న సందర్భంగా వారిని కలిశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష సమావేశం



**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 8 జనంసాక్షి** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష నాయకులతో స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కోసం ప్రచురించిన ఓటర్ లిస్టులో ఏవైనా సవరణలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీల అఖిలపక్ష నాయకులకు తెలిపారు. ఎన్నికల్లో ఎక్కువమంది ఓటు హక్కును వినియోగించుకునేలా వివిధ పార్టీల నాయకులు చూడాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి సూచించారు. మండలంలో పది ఎంపిటిసి స్థానాలు,27 సర్పంచ్ స్థానాలకు 50 పోలింగ్ బూత్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కుటుంబంలో ఉన్న వ్యక్తులు ఒకే పోలింగ్ బూత్లో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్,మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య ఉన్నారు.

## ఆటలు మానసికోల్లాసానికి ఎంతో ఉపయోగం

**మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి**

**మల్లాపూర్ సెప్టెంబర్ 08(జనం సాక్షి),** మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలు మరియు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు చిట్టాపూర్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఆటలు మానసికోల్లాసానికి,క్రమశిక్షణ అలవర్చుకోవడానికి,వ్యక్తి పరిపూర్ణ వికాసానికి దోహదపడుతాయని ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలలలో విశాలమైన మైదానంలో సాధ్యమని తెలిపారు .కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణస్వామి , ఎస్ జీ ఎఫ్ మండల కార్యదర్శి చంద్రకళ వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ,అన్ని పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు



# మాకు న్యాయం చేయాలి



**పెద్దపల్లి,సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** మా భూమిలో పంటను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులకు పిర్యాదు చేస్తే మాపైననే అక్రమ కేసు పెట్టారని మాకు న్యాయం చేయాలని కమాన్ పూర్ మండలం పెంచికల్ పేటకు చెందిన కొలిపాక లీల, పర్వతాలు దంపతులు వేడుకున్నారు. ఈ మేరకు పెద్దపల్లి కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 2 ఎకరాల పంటకు ఇరుగురాల శేఖర్ అనే వ్యక్తి గడ్డిమందు స్ప్రే చేసి నాశనం చేశారని ఆరోపించారు. మమ్మల్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తమకు న్యాయం చేయాలని వినతిపత్రం కోరినట్లు తెలిపారు.

# వ్యవసాయ కూలీలందరికీ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి

## ఏఐపికేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్8 (జనంసాక్షి)** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపి.రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా 2025 జనవరి 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రకటించారన్నారు కూలీలందరికీ రబి కి 6000 ఖరీఫ్ కు 6000 చొప్పున రెండు దఫాలుగా ఇస్తామని గొప్పగా ప్రకటించారన్నారు రబి, ఖరీఫ్ రెండు పోయిన ఇప్పటివరకు కూలీలకు చిల్లిగవ్వ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి పైగా కూలీలు ఉండగా 17 లక్షల కు మాత్రమే అంచనాకు వచ్చి 83 వేల మందిని గుర్తించడం సిగ్గుచేటు అన్నారు కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం గత లెక్కల ప్రకారం 2,31,941 పైగా






కూలీలు ఉన్నారని ప్రకటించి నేడు జిల్లాలోని ఊరికి 10 నుండి 15 వరకు కూలీలకు మించకుండా గుర్తించి మండలంలోని ఒక గ్రామంలో 10 నుండి 15 మందికి రవిలో 6000 వేసి చేతులు దులుపుకున్నారన్నారు ఇది ప్రభుత్వ మోసపూరిత వైఖరి తప్ప మరొకటి కాదన్నారు రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ సుమారు మూడు లక్షల కోట్ల బడ్జెట్లో కూలీలకు రెండువేల కోట్ల జీవన భృతికి ఇవ్వడానికి చేతులు రాకపోవడం సిగ్గుచేటన్నారు. బడా కార్పోరేట్ పెట్టుబడ దారులకు రాయితీల పేరుతో ప్రభుత్వ భూములను నీటితోపాటు రాష్ట్ర ప్రజల యొక్క చెమట సొమ్మును దోచిపెడుతున్నారన్నారు. కూలి పేదలకు మాత్రం ఓట్లప్పుడు మాత్రమే వరాల గుప్పించి మోసపూరితంగా పాలన చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల్లో భాగంగా ప్రకటించిన కూలీల ఆత్మీయ భరోసాను అందరికి అందజేయాల్సిన బాధ్యత ఉందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘంగా గుర్తు చేస్తున్నారు. గీత, బీడీ, చేనేత కార్మికులకు ఇసు న్నట్టుగా వ్యవసాయ కూలీలకు కూడా సంవత్స రానికి 24 వేల భృతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ కిషోర్, ఏ ప్రకాష్,బి కిషోర్, అనీష్,ఏ రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి నాయకుల అరెస్టును ఖండించిన పట్టణ బిజెపి శాఖ

**వేములవాడ, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** విద్యార్థులు, విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లా డుతూ అగ్రహారం డిగ్రీ కాలేజీలో కేవలం 500 వందల నుంచి 600 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు ఉంటే జేఎన్టీయూ విద్యార్థుల్ని ఇదే డిగ్రీ కాలేజీలో కొనసాగించడం సోచనీయం అన్నరు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జెఎన్టియుకు కేటాయించిన భూమిలో కాలేజీ నిర్మించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే విద్యార్థులకు వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంటి మహేష్, అనిల్ ,రంజిత్ పాల్గొన్నారు.

# బాక్సింగ్ లొ జాతీయ స్థాయి పథకం సాధించిన గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** పెద్దపల్లి గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ పంజాబ్లో ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బటిన్న గురుకాశీ యూనివర్సిటీలో జరిగిన బాక్సింగ్ 80-86కేజీల విభాగంలో శాతవాహన యూనివర్సిటీ తరపున



ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో పతకం సాధించాడు. ఈ ఘనత సాధించడానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించు కుంటున్న ఈ గుర్తింపు విద్యా, క్రీడా రంగాలలో స్పూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. ఈ విజయాన్ని సాధించినందుకు డిగ్రీ కళాశాల అది నేత అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన ఏ ఈ ఓ బస్వరాజు అధిక పని భారం వలన మృతి చెందాడు

- పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి శంకర్ ఆధ్వర్యంలో ఏఈవోలు నిరసన చేపట్టారు
- అనంతరం జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న (ఏ జీవో) బస్వ రాజు దోంగ్లి క్లస్టర్ , కామారెడ్డి జిల్లా లో విధులు నిర్వహిస్తున్నారు. అధిక పని బారం వలన సెప్టెంబర్ 5 న గుండె పోటు తో మరణించడం జరిగింది. బస్వ రాజు కి



తన క్లస్టర్ తో పాటు అదనపు క్లస్టర్ బాధ్యతలు ఉండడం , అలాగే పంటల నష్ట సర్వే ను వేగవంతంగా చేయమనడం , అలాగే పని ఒత్తిడి పై అతని వివరణ కనీసం వినకుండా షోకాసు నోటీస్ ఇవ్వడం వలన తీవ్ర ఒత్తిడి కి , మానసికంగా కృంగి పోవడం వలన గుండె పోటు వచ్చి మరణించడం జరిగిందనీ పెద్దపల్లి జిల్లాలోని ఏఈవోలు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం జిల్లా వ్యవసాయ అధికారికి నితిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందుకు నిరసన గా అన్ని జిల్లా ల లో వ్యవసాయ విస్తరణ అధికారులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లా లో విస్తరణ అధికారులు లు టీఎన్జీవోఎస్ అధ్యక్షులు అండ్ఎ ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షులు బొంకురి శంకర్ తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి కి వినతి పత్రం అందజేసి , తదుపరి కలెక్టరేట్ ప్రాంగణం లో నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమం లో జిల్లా టీఎన్జీవోఎస్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ , కార్యదర్శి రాజేష్ మరియు జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు -ఏఈఓ లు పూర్ణ చందర్ , జె రాకేష్ , వినయ్ , కె.ప్రశాంత్ , డి ప్రశాంత్ ,వినీత్ ,సురేష్ , గణేష్ ,శశిధర్ , రాజు ,రవితేజ , రాహుల్, హరీష్ , రామేష్ , శ్వేత , అనూష పాల్గొన్నారు.



# నిమజ్జనానికి గజ ఈతగాళ్ల పేరా అక్రమాలు

**ఆర్మూర్, సెప్టెంబర్ 8 ( జనంసాక్షి):** ఆర్మూర్ మత్స్యకార కార్యాలయంలో విధులు నిర్వహించే ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ అక్రమాలకు పాల్పడినట్లు తోపారం భగత్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం భగత్ మాల్వియాను కలిశారు. ఆర్మూర్ పట్టణంతో పాటు మిగతా చెరువుల వద్ద నిమజ్జనం జరిగే చోట మత్స్యశాఖ తరపునగజ ఈతగాళ్లను నియమించాల్సి ఉందన్నారు. అయితే మత్స్యశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీవన్ గజఈతగాళ్లకు బదులుగా ఇతరులను నిమజ్జనం జరిగే చెరువుల వద్ద పెట్టారని పేర్కొన్నారు. గంగపుత్ర సంఘం తరపున ముందస్తుగా 15 మంది గజ ఈతగాల్ల పేర్ల జాబితా ఇచ్చిన దానిని పక్కనపెట్టి ఇతరులకు నియమించాడని పేర్కొన్నారు. జాబితాలో పేర్కొన్న వ్యక్తులు కాకుండా వేరే వారిని జీవన్ పెట్టి అక్రమాలకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

**నిజంసాగర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు వివరాల ప్రకారం నిజంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామానికి చెందిన పసుల రాజు (30) ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కళ్యాణి ప్రాజెక్టు దిగువన తన పొలానికి నీరు పారించడానికి



వెళ్ళాడు. తన సాగు భూమిలోని వాగులో గల బోరు మోటర్ ను మరమ్మత్తులు నిర్వహించగా అకస్మాత్తుల వాగులో మునిగిపోయాడని తెలిపారు. వాగు వద్దకు వెళ్లి పరిశీలించగా రాజు ఆచూకీ లభించలేదు నిజంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు, పోలీస్ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎస్, ఫైర్ సిబ్బంది తో గాలింపులు నిర్వహించగా రాజు మృతదేహం లభించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# తన భూమిలో నిల్వ చేసిన ఇసుక ఖాళీ చేయించాలని వినతి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** లీజు గడువు అయిపోయినా తన భూమిలో నిల్వ ఉంచిన ఇసుకను తీయాలని ఎన్నిసార్లు చెప్పినా లీజుకు తీసుకున్న వ్యక్తి స్పందించడం లేదని, వెంటనే తన భూమిలో నిల్వ ఉన్న ఇసుకను ఖాళీ చేయించాలని పెద్దపల్లిలో



సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేసినట్లు మంథని ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తెలిపారు. ఈమేరకు పిర్యాదు కాపీలను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కు అందజేశాడు. తన భూమిని ఇసుక రీచ్ కోసం కౌలుకు తీసుకున్న వ్యక్తి 2 ఏళ్ళు కౌలు చెల్లించి రీచ్ నిలిపివేయడంతో గత 2 ఏళ్లుగా కౌలు ఇవ్వకుండా దాదాపు 200 లారీలు ఇసుక నిల్వ ఉంచాడని అదనపు కలెక్టరుకు వివరించినట్లు తెలిపాడు. సదరు వ్యక్తికి ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోక పోవడంతో ముత్తారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వాయిదాల పేరుతో దాటవేస్తున్నాడని భూమయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తన సమస్యను పరిష్కరించి ఇసుకను ఖాళీ చేయించాలని వినతి పత్రంలో కోరాడు.

# వీణవంకలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**ఎంపీడీవో శ్రీధర్,మండల విద్యాధికారి శోభారాణి**




**వీణవంక సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** వీణవంక ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయులకు మెమొంటోలు, శాలువాలతో ఘనంగా విద్యారంగంలో విశేష సేవలు అందించిన 26 మంది ఉపాధ్యాయులను మండల అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంపీడీవో మెరుగు శ్రీధర్,మండల విద్యాధికారి శోభారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మండల ఎంపీడీవో శ్రీధర్,మండల విద్యాధికారి శోభారాణి లు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వం, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధికి బలమైన పునాది వేస్తారు అని అన్నారు. ఉపాధ్యాయులందరూ మరికొంత అంకిత భావంతో పనిచేస్తూ, జిల్లాస్థాయిఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని వారుకొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు.. జడ్పీహెచ్ఎస్ వీణవంక కాంప్లెక్స్ అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు వెంకటమాధవరావు, చంద్రశేఖర్, శాంత, లింగయ్య,సరిత, రూప లేఖ,స్వరూప రాణి,జడ్.పి.హెచ్.ఎస్ చల్లూరు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వసుమతి, చంద్రశేఖర్, వనజ,మహేందర్ రెడ్డి,మీరా,లలిత దేవి,రాజ మహేందర్ రెడ్డి, దామోదర్,జడ్పీహెచ్ఎస్ ఘన్ముకుల కాంప్లెక్స్.. పాపిరెడ్డి,శ్రీధర్,లక్ష్మీ నరసయ్య,సునీత, వేణు,రాజగోపాల్ రెడ్డి, శారద,రవి,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బేగ్ నాగిరెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల కోఆర్డినేటర్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సాతారం ప్రాథమిక పాఠశాలలో గాజుల పండగ..

**మల్లాపూర్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి)** మండలంలోని సాతారం ప్రాథమిక పాఠశాల లో ఘనంగా గాజుల పండగ నిర్వహించారు.. కార్యక్రమంలో భాగంగా గాజుల పండగ ను విద్యార్థులు, ఉపాధ్యాయినులు ఎంతో ఉత్సాహం గారు పాల్గొని గోరింటాకు వేసుకుని ఒకరికి ఒకరు గాజులు తొడిగి ఆనందంగా జరుపుకున్నారు.. కార్యక్రమం లో ఉపాధ్యాయులు అర్చన,అపర్ణ, గీత, రాజ్యలక్ష్మి, శైలజ, రవళి, రేవతి,మమత, అన్నపూర్ణ, మానస విద్యార్థినులు పాల్గొన్నారు..

## ఆలయ కమిటీ చైర్మన్ మిరుదొడ్డి శేరయ్య



**ముస్తాబాద్ సెప్టెంబరు 8 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ మిరుదొడ్డి శేరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా మీస శ్రీనివాస్ ఆలయ కమిటీ డైరెక్టర్లు 38 మందిని పైన తీసుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శేరయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ గ్రామ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** సోమవారం గాంధీభవన్లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, విస్తృత స్థాయి జరిగినటువంటి అంశాలు,టిపిసిసి పార్టీ సంస్థ గత నిర్మాణం పై చర్చ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలపై చర్చ తేదీ 15 నా కామారెడ్డి లో బహిరంగ సభ విజయవంతం పై చర్చ,ఓట్ చోరీ, గద్దిచౌడ్, కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టడం అధ్యక్షుల వారి అనుమతితో మిగతా అంశాలు ఈ అంశాలపై విస్తృతం స్థాయి సమావేశం జరిగినది గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



### వీణవంకలో ప్రియ మిల్క్ పార్లర్ కంపెనీను ప్రారంభించిన కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**వీణవంక సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** వీణవంక మండల కేంద్రంలో ప్రియా మిల్క్ పార్లర్ కంపెనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, అనంతరం వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛమైన పాలు పాలతో తయారైన ప్రొడక్ట్ అందుబాటులో తీసుకోవాలని ఆలోచన మంచిది గత 20 సంవత్సరాల నుంచి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో సేవాలాందిస్తూ ప్రియా మిల్క్ పార్లర్ వాళ్ళు ఇంకా ఇలాంటి సంస్థలు ప్రతి పల్లెల్లో విస్తరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోవీణవంక గ్రామ మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,ప్రియా సేల్స్ మేనేజర్ డైరెక్టర్ నర్సింగా రావు, మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, నర్సింగాపూర్,మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,మదన్మోహన్ రెడ్డి,రవీందర్ కొమురయ్య,వెంకటేష్,వినోద్,శ్రీనివాస్ రెడ్డి, తోపాటు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని

# రద్దు చేయాలి..

**జిల్లా మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు.. దోసల చంద్రం..**



**గంభీరావుపేట సెప్టెంబర్ 08(జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం సోమవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని రద్దు చెయ్యాలి. ఎస్సీ మాల ఉద్యోగస్తులకు మరియు విద్యార్థులకు ప్రభుత్వ రంగంలో గానీ ప్రైవేట్ రంగంలో గానీ 16 వ సంఖ్యానికి 22 కు పెంచే సరికి మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. కనుక జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ నేడు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి ఉన్నందున సోమవారం రోజు పోలీసులు తెల్లవారుజామున నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చెయ్యడం జరిగింది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో కి తెస్తే మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు న్యాయం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు.

# కలెక్టరేట్‌కు కదిలిన భైరాపూర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లాలో ఆ గ్రామం పేరు తెలియని వారు లేరు. తెలంగాణ రాష్ట్రంలోనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న సమయంలో మొదటగా కెసిఆర్తె స్వంత నియోజకవర్గం ఎర్రవల్లిలో అయితే తదనంతరం తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన సభాపతి, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి మొట్టమొదటగా భూమి పూజ చేసి, ఇండ్ల నిర్మాణం చేపట్టింది ఇక్కడే. అలాంటి భైరాపూర్ గ్రామం మరోమారు సంచలానానికి వేదికయ్యింది. ప్రజావాణిలో పిర్యాదు చేసేందుకు భైరాపూర్ గ్రామం నుండి ప్రత్యేక వాహనాలలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. భైరాపూర్ గ్రామంలో అసైన్మెంట్ భూములు పేరు చెప్పుకొని కబ్జా చేయడం జరిగిందని, వారి పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరామని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ భైరాపూర్ గ్రామానికి స్వయంగా విచ్చేసి ప్రత్యేక విచారణ చేపట్టి, అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కొరమన్నారు. భైరాపూర్ గ్రామం నుండి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రజావాణికి సుమారు 50 మంది వరకు బయలుదేరి వెళ్లడం బాన్సువాడ నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.

# యూరియా ఆందోళనలు మొదలైందే ఎమ్మెల్యే సొంత గ్రామంలో..

◆ శివరాత్రి కన్న ముందే శివాలయాన్ని తరలిస్తే ఊరుకోం..!

◆ కాళేశ్వరంపై అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదం

◆ వేములవాడలో మీడియా సమావేశంలో చల్మెడ ఘాటు వ్యాఖ్యలు

వేములవాడ (జనంసాక్షి): వేములవాడ నియోజకవర్గంలో మొదటగా యూరియా కొరత మొదలైందే స్థానిక ఎమ్మెల్యే సొంత గ్రామం రుద్రంగిలో నెలకొందని దీనిపై ఆందోళనలు చేసిన రైతులను మభ్యపెట్టి మళ్లీ యూరియా కొరత లేదని వారితోనే కల్లిబొల్లి మాటలు చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీ నేతలకే దక్కిందని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. యూరియా లేకుండా రైతులు పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళనలు చేస్తే రైతులపై అనవసరపు కేసులను పెట్టి ఇరికిస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమని కాళేశ్వరం అంటే మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు మాత్రమే అనుకుంటున్నారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పై తమ నేతకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి జలాభిషేకాలు చేస్తే ఓర్వలేకపోతున్నారని అన్నారు. టీవీ షోలో అవగాహన లేకుండా మాట్లాడడం, ఫోజులకే పరిమితం అవుతుందని చల్మెడ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగున అంటూ వ్యాంగ్యస్త్రాలు సిద్ధించారు. అంతేకాకుండా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న శివాలయాన్ని శివరాత్రి కన్నా ముందే తరలిస్తే ఊరుకోమని శివరాత్రి తరువాత భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు చేసుకోవాలని ఆయన సూచించారుబోయేది సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లే భక్తులు స్వామివారిని దర్శించుకునే ఆనవాయితీ అనాదిగా ఉంది.రెండేళ్లకొకసారి జరిగే ఈ వేడుకకు ముందుగా రాజన్నను కోటి మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉండగా ఆ భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించాలి అన్నారు.వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు వచ్చే భక్తుల మీద ఆధారపడి 5వేల కుటుంబాలు ఉన్నాయి,సమ్మక్క భక్తులకు దర్శనం కల్పించడం ద్వారా వారికి కొంతమేరైనా కల్పించిన వారవుతాము ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పుడు పూర్తవుతాదో తెలియని ఆలయ అభివృద్ధిపై చిరు వ్యాపారుల వ్యాపారంపై ఇప్పటికే పెద్ద పిడుగు పడినట్లు అయింది,ఖచ్చితంగా సమ్మక్క భక్తులకు దర్శనం కల్పించడంతోపాటు రోజు కనీసం వెయ్యి మందికైనా దర్శనం కల్పించే విధంగా ఏర్పాటు చేస్తే వారి ఉపాధి దెబ్బ తినకుండా ఉంటుందని అన్నారు. భీమేశ్వరాలయంలో మూడు కోట్లకు పైగా రూపాయలతో భక్తులకు చేస్తున్న ఏర్పాట్ల పనుల కంటే శిలాఫలకాల మీద శ్రద్ధ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది అని అన్నారు. ఏర్పాట్ల పనులు పూర్తికాకముందే భక్తుల కనీస వసతి సౌకర్యాలు కూడా కల్పించక ముందే ఎందుకు అంత తొందరపాటు ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో మీరు చూపించిన ఆలయ అభివృద్ధి చిత్రాలు ఎందుకు బయటకు విడుదల చేయడం లేదు, బహిరంగ ప్రజెంటేషన్ ఇచ్చిన తర్వాత మీడియాకు ఇవ్వడానికి ఎందుకు జంకుతున్నారు ఎందుకు అంత రహస్యంగా పెడుతున్నారు అని అన్నారు. మీరు ఎన్ని దశల్లో పనులు పూర్తి చేస్తారు, కాల పరిమితి ఎంత... మీకు వచ్చే నిధుల వివరాలు ఎలా ఏమైనా ముగిసిన ఆర్థిక బడ్జెట్ నిధులు కూడా ఇంకా ఉన్నాయని చెబుతూ ఉంటే మీ తీరు చూసి అధికారులు నవ్వుకుంటున్నారు. అసలు వేములవాడ అభివృద్ధి జరగలేదని చెబుతున్న మీ తీరు కళ్ళు లేని కబోది మాట్లాడినట్లుగా ఉంది అని ఎద్దేవా చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని సరైన పరిహారం అందకుండా చేసి వారిని తీవ్రంగా నష్టపరిచారని గుర్తు చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెంటనే తీర్చాలని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలాసా నరేందర్, ఏనుగు మనోహర్ రెడ్డి, తీగల రవీందర్ గౌడ్, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి, గోలి మహేష్, కొండ కనకయ్య, రాజు,శ్రీనివాస్ రెడ్డి, అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 15న జీఎం ఆఫీసు ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

### సీఐటీయూ నాయకులు పిలుపు



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : ఈ నెల15న అన్ని జీఎం కార్యాలయాల ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆర్జీ-2 డివిజన్ వకీల్‌పల్లి మైన్ నందు గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ముందుగా ధర్నా పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. సొంతింటి కల సాకారం కావాలంటే కార్మికులు, అన్ని యూనియన్లు ఐక్యంగా ఉండి నిరసన కార్యక్రమాలు, ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నట్టువంటి ఏఐటీయూసీ, చిన్నన్న పాత్ర పోషిస్తున్న ఐఎన్టీయూసీ, మిగిలిన అన్ని యూనియన్ నాయకులు కార్యకర్తలు, కార్మికులు సెప్టెంబర్ 15న జీఎం ఆఫీస్ ముందు జరగబోయే ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వినయ్, పిట్ సెక్రెటరీ శ్రావణ్, తిరుపతి, సంపత్, బీస రాంప్రసాద్, నరసింహ, భూమయ్య, సాంబారావు, రాములు, వినయ్ రాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీల్లో ఓసీపీ-3 విజేత.. వికేపీ గని రన్నర్‌గా విజేత

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా వర్క్‌పీపుల్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తోందని దీనిలో భాగంగా సోమవారం అబ్దుల్ క్రీడా మైదానంలో కబడ్డీ, బాల్‌బ్యాడ్‌మింటన్ పోటీలను నిర్వహించారు. ఇందులో ఓసీపీ-3 ప్రాజెక్టు క్రీడాకారులు కబడ్డీలో విజేతగా నిలిచారు. బాల్‌బ్యాడ్‌మింటన్‌లో ఓసీపీ-3 జట్టు విజేతగా నిలువగా వీకేపీ గని జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి క్రీడాకారులను సింగరేణి స్థాయి, రీజియన్ స్థాయి జట్టుకు ఎంపిక చేయనున్నట్లు క్రీడల సమన్వయకర్త నరేందర్ రెడ్డి తెలిపారు.



## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన

◆ 110 మంది కంటి పరీక్షలు, ఆపరేషన్ కు 38 మంది ఎంపిక

◆ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్

వేములవాడ (జనంసాక్షి): రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన వచ్చింది. వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 110 మందికి రక్త, కంటి పరీక్షలు చేయగా, 38 మంది ఆపరేషన్ కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకు వస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇస్తారని, భోజన సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో లయన్ బచ్చు వంశీకృష్ణ, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తీర్చాలి

### విద్యార్థులకు సంఘీభావం తెలిపిన వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ (జనంసాక్షి): జేఎన్టీయూ విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. సోమవారం అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు ధర్నా, రాస్తారోకో నిర్వహించగా, పోలీసులు వారిని అడ్డుకొని వేములవాడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న లక్ష్మీ నరసింహారావు అక్కడికి వెళ్లి విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో జేఎన్టీయూ యూనివర్సిటీ కోసం మండపల్లిలో 20 ఎకరాలు కేటాయించి, రూ.450 కోట్లతో పనులు ప్రారంభించేందుకు జీవో జారీ చేశామని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తరగతి గదులు, హాస్టల్, ఉపాధ్యాయుల నియామకంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను విస్మరించడం వల్లే వారు రాస్తారోకోకు దిగారని, పోలీసులు వారిని నిర్బంధించడం సమంజసం కాదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే నిధులు కేటాయించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మిక సమ్యసలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న సీఐటీయూ

### హెచ్ఎంఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్




యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : సింగరేణి కార్మిక సమస్యలపై అవగాహన లేకుండా సింగరేణి క్వార్టర్ కావాలా, స్వంతిల్లు కావాలా అనే దానిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హెచ్ఎంఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్ అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కార్మిక సమస్యలపై సీఐటీయూ ద్వంద వైఖరిని అవలంభిస్తుందన్నారు. కార్మికుల సమస్యలపై అవగాహన లేకుండా సీఐటీయూ నాయకులు కార్మికులు లేనిపోని కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. సింగరేణి క్వార్టర్ కావాలా, స్వంతిల్లు కావాలా అని సీఐటీయూ బ్యాలెటింగ్ నిర్వహిస్తోందన్నారు. ఇండ్రస్ట్రియల్ యాక్టు ప్రకారం కార్మిక సంక్షేమం చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యదేనని అన్నారు. కార్మికుల చిరకాల కోరిక స్వంతిల్లు కలయని గుర్తు చేశారు. దీనిని వేరువేరుగా చూపి సీఐటీయూ సంఘ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సీఐటీయూ నాయకులు కార్మిక సమస్యలపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండీ. ఆయజొద్దీన్, జితేందర్ రెడ్డి, గౌస్‌పాషా, నరేష్, నర్సయ్య, నవీన్, రాజు, రాంప్రసాద్, రవి, వెంకటరాజిరెడ్డి లు పాల్గొన్నారు.

# నేత్రాలకు మరో జన్మ..

- ఒకరి నేత్రాలు..ఇద్దరు అంధులకు వెలుగులు..
- సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నరేందర్..
- నేత్రదాన పక్షోత్సవాల ముగింపులో మెడికోలకు అవగాహన
- సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడిన ప్రతినిధులు..



**గోదావరిఖని, జనంసాక్షి :** మరణించినా..నేత్రాలకు మరో జన్మను పొందే అవకాశం ఉంటుందని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ అన్నారు.నేత్రదానం పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని సోమవారం సిమ్స్ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ...నేత్రదాన మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ స్వతహాగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేత్రదానాన్ని గొప్పదానంగా అభివర్ణించిన వైస్ ప్రిన్సిపాల్..సొసైటీకి మనమిచ్చే అత్యున్నత కానుకల్లో నేత్రదానం ఒకటన్నారు. నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు. నేత్ర అవయవ శరీర దానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సదాశయం ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. మెడికల్ స్టూడెంట్స్ నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన పొందాలని సూచించారు. సదాశియ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారానే మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం పలు పార్థివ దేహాలను దానం చేయించారని కొనియాడారు. జీజీహెచ్ ఆర్ఎంఓ దండే రాజు, అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ ఓబులేష్ మాట్లాడుతూ... నేత్రదానంకు ముందుకు వచ్చే వారితోపాటు మరణించిన వారి నేత్రాలను విషాదంలో కూడా దానం చేసిన కుటుంబాల త్యాగం గొప్పదని కొనియాడారు.

తన మరణానంతరం కూడా నేత్రదానం చేస్తానని అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ ఎప్పటికప్పుడు వేదికపై ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మాట్లాడుతూ 2008 నుంచి ఇప్పటి వరకు సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి ప్రజల్లో చాలా అవగాహన వచ్చిందన్నారు. ఇప్పటివరకు మరణించిన సుమారు 1,535 మంది నేత్ర దానం, 90 మంది అవయవ దానం, 152 మంది శరీర దానాలు చేసినట్లు వివరించారు.

పక్క రాష్ట్రాలు అవయవ దానాలపై అందిస్తున్న కృషి తరహాలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అవయవదానాలు చేసిన కుటుంబాలను గౌరవించి, అవయవ దాతకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మరణించిన వారి కార్నియాలను సేకరించే విధానం, కార్నియాలను నిల్వచేసే పద్ధతిపై ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దేశంలోనే అత్యధికంగా 50వేల కార్నియాలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన ఎల్వీ ప్రసాద్ ఐ-బ్యాంక్ సంస్థ గిన్నిస్ రికార్డ్ స్వంతం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ ప్రదీప్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం మెడికోలకు కరపత్రాలను, డోనర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మిట్ట సత్యం, మిట్టపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్‌పై చర్యలు తీసుకోవాలి..

**ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్‌కు ఎంవీ డ్రైవర్ల వినతీపత్రం...**



**గోదావరిఖని, జనంసాక్షి :** గణేష్ నిమజ్జనంలో విధులు నిర్వహిస్తున్న ఎం.వి.డ్రైవర్‌పై చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్ చేసిన దాడిని ఖండిస్తున్నామని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్‌కు సోమవారం ఎంవీ డ్రైవర్లు వినతీపత్రం సమర్పించారు. భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు జరుగకుండా చూడాలని కోరారు.ఎంవీ డ్రైవర్లను అకారణంగా దూషిస్తున్న చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్‌ను ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించడంతో ఎంవీ డ్రైవర్ శ్రావణ్‌పై దాడిచేశారని పేర్కొన్నారు.సీఐపై సింగరేణి యాజమాన్యం తరుపున కేసు నమోదు చేయించాలని వారు డిమాండ్ చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసులే దాడిచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు డిమాండ్ చేశారు.వినతీపత్రం ఇచ్చిన వారిలో ఎంవీ డ్రైవర్లు వాసర్ల జోసెఫ్, కర్రావుల మహేష్, గండు శ్రావణ్, చెలుకలపల్లి శ్రీనివాస్, మేడి రామ్మూర్తి, కన్నం సత్యం, ఎం.ఉమాశంకర్, కురపాలు రమేష్, టి.కే.రవి, పి.వెంకటేష్, కొండ్ర అంజయ్య, కె.శ్యాం, కె.రాజేందర్, జే.కిషోర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు-2025 గ్రహిత రవీందర్‌రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** 1990వ సంవత్సరంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో గీతాంజలి హైస్కూల్ స్థాపించి 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను జాతి నిర్మాతలుగా, మేలి రత్నాలుగా తీర్చిదిద్దుతూ అహర్నిశలు కృషి చేస్తున్న గీతాంజలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, గణిత బోధకులు కంది రవీందర్‌రెడ్డి విద్యారంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతులమీదుగా జిల్లా విద్యాధికారి సమక్షంలో అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు, మేధావులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# జీడీకే.2వ గనిలో దొంగలు విఫలయత్నం..

## సింగరేణి అధికారులు రావడంతో పరార్..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా పరిధి జీడీకే.2వ గనిలో దొంగలు విఫలయత్నం చేశారు.ఆదివారం రాత్రి షిఫ్ట్ సమయం (దాదాపు 11 నుంచి 12 గంటల)లోపు గనిలోని పాత టన్నెల్ నుంచి 22వ లెవల్ వరకు వచ్చి హల్‌చల్ సృష్టించారని తెలిసింది.కోల్ ట్రావెలింగ్ కేబుల్‌ను దొంగలించడానికి ఆరు నుంచి 8 మంది దొంగలు వచ్చారని సమాచారం.వచ్చిన దొంగలు విలువైన విలువైన కేబుల్‌ను పట్టుకెళ్లిన్నట్టు సింగరేణి కార్మికులు గుసగుసలాడుతున్నట్టు తెలుస్తోంది.గతంలో ఆడిట్ జరుగుతున్న సమయంలో కూడా సింగరేణి కార్మికులు పాత టన్నెల ద్వారం వద్ద నుంచి ముఖద్వారం నుంచి బయటకు వచ్చేవారని కొంతమంది కార్మికులు వాపోయారు.ఈ తతంగంలో కొంతమంది అధికారుల పాత్ర ఉందని మరికొంత మంది కార్మికులు అంటున్నారు.గతంలో కూడా ఈ గనిలోకి దొంగలు అనేకసార్లు విఫలయత్నం చేశారని తెలిసింది.ఇంత జరుగుతున్నా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోక పోవడంతో పలువురు విస్మయానికి గురవుతున్నారు.

**దొంగలు వచ్చింది వాస్తవం: సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి:**

జీడీకే.2వ గనిలోకి దొంగలు వచ్చింది వాస్తవమేనని సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తెలిపారు.ఎలాంటి సింగరేణి సామగ్రి పోలేదన్నారు.విధుల్లో వున్న ఓ ఉద్యోగి ఈ విషయం తెలుపడంతో హుటాహుటిన జీడీకే.2వ గనికి చేరుకున్నామని.. ఆలోపే దొంగలు పరారయ్యారని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉత్తములు..

**- కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ జమున-రవికుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి : గురువు ప్రత్యక్ష దైవం అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగండ్ల జమున-రవికుమార్ అన్నారు.గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సోమవారం కళాశాల టీచర్స్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చైర్మన్, డైరెక్టర్ ఇరువురు మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని, వారి ద్వారానే ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు.విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించి ఉపాధ్యాయులు పనిచేస్తారన్నారు.అటువంటి గురువుల సేవలను స్మరించుకోవడం, వారిని సత్కరించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఉత్తమ అధ్యాపకుడు, మేధావి, పండితుడైన భారత తొలి ఉప రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఆయన గౌరవార్థం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పాటలు పాడారు. డాన్సులు చేశారు. ప్రేక్షకపాత్ర పోషించిన విద్యార్థులు విజిల్స్ వేస్తూ, కేరింతలు కొడుతూ అభినందనలు తెలిపారు.తమ అభిమాన గురువులను సత్కరించుకున్నారు.ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, లెక్చరర్లు, అధిక సంఖ్యలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి: ఎంపీడీవో జానయ్య

**చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీలో రికార్డ్ పరిశీలిస్తున్న ఎంపీడీవో జానయ్య**



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ రికార్డులను పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఓ ఏ జానయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ నుండి వారికి కావాల్సిన సేవలను అందించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం నుండి లబ్ధి పొంది పశు వుల కొట్టాలను నిర్మించుకున్న లబ్ధిదారుల నిర్మాణాలను, వన నర్సరీలోని నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు....



ఆర్మూర్ నియోజకవర్గం రాజకీయ చదరంగంలో కాస్త ముందుంటుందనేది చెప్పక్కర్లేదు. ప్రస్తుతం సంస్థగత ఎన్నికల హడావిడి అంతంత మాత్రమే కనబడుతుంది. ఆర్మూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో మాత్రం మార్పులు చేర్పుల పర్వం సుస్పష్టంగా కనబడుతుంది. ఇటీవలే కొందరు ముఖ్య నాయకులు ఆర్మూర్ నియోజకవర్గం నుండే కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అందరి అంచనాలకు భిన్నంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరేందుకు ఈరావత్రి రాజశేఖర్ సుముఖత చూపుతున్న వేళ అందుకు అధిష్టానం తన ఎంట్రీకి సై అన్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తనవైపే మొగ్గుచూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆర్మూర్,సెప్టెంబర్ 8(జనంసాక్షి)

# రాజకీయాల్లోకి రాజశేఖరుడు

- ఆర్మూర్‌లో గ్రాండ్ ఎంట్రీకి రంగం సిద్ధం
- నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించేందుకు సై?
- బీఆర్ఎస్ అధిష్టానం సైతం మొగ్గుచూపుతున్నదా..?
- సామాజిక సేవతో 'ఈరవత్రి' మరింత ముందడుగు
- విద్య,వైద్యంతో పాటు నిరుపేదలకు సేవే ఆయన లక్ష్యం






**ఉన్నత విద్యావంతుడు, బీసీ వాదం, రాజకీయ చతురత, వాగ్దాటి,ప్రజల్లో మంచి సంబంధాలు ఉండి,నియోజకవర్గాన్ని అంటి పెట్టుకొని ఉండే ఉత్తముడైన ఈరావత్రి రాజశేఖర్ ను మొదటి స్థానంలో గుర్తించి బాధ్యతలు అప్పజెప్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వినికిడి.బిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మక ప్రణాళికల్లో భాగమే ఎర్రబెల్లి దయాకర్ రావుతో మంతనాలు, పార్టీ అధినేతలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలుస్తుంది.**

## విద్య,వైద్యం,నిరుపేదలకు సేవే లక్ష్యం

గ్రామాల్లో చాయ్ పే చర్చ అంటూ ప్రజలలో నిరుపేదల అవసరాలను గుర్తించి వారికి సేవే పరమావధిగా కార్యకలాపాలు నడుస్తున్నాయి. ఎవరైనా ఆపదలో ఉంటే స్పందించడం, పేదరికంలో ఉన్న, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తమ వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. వినాయకుడి ఉత్సవాల్లో మండప నిర్వహణ సభ్యుల ఆహ్వానం మేరకు చురుగ్గా పాల్గొన్నారు.50 మందికి పైగా మండప నిర్వాహకులకు అడిగినంతగా వినాయక మండపాలకు బియ్యాన్ని వితరణ చేసి ముందుకు నడిచారు.విస్తృతం అవుతున్న రాజశేఖరుడి సేవలు,ఫౌండేషన్ సభ్యుల పాత్ర కూడా అమోఘమని తెలుస్తుంది.

అంతేకాకుండా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి సైతం అడుగు పెడితే బీసీ వర్గానికి చెందిన ఓటు బ్యాంకుతో పాటు,బలమైన పద్మశాలి కుటుంబానికి చెందిన 37 వేల ఓట్ల ఓటు బ్యాంకు ఏ పార్టీలో చేరితే ఆ పార్టీకి బలాన్నిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.సమాజంలో మంచి మార్పుకు కృషి చేస్తున్న రాజశేఖరుడు,రాజకీయాల్లో ఉన్నతంగా రాణించాలని కోరుతున్నారు.

గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గాల వారీగా తమ తప్పొప్పులను అంచనా వేసుకుంటూ ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శనమే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాధ్యతల మార్పు తప్పనిసరిగా కనిపిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఏ నియోజకవర్గాల్లో ఓటమికి గల కారణాలు అంచనా వేస్తూ,దీటైన వ్యక్తులకు ప్రాధాన్యమిస్తూ వస్తుంది.చార్టెడ్ అకౌంటెంట్ గా వృత్తిని కొనసాగిస్తూ,ఈ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా సేవ కార్యక్రమాల్లో ఈరావత్రి రాజశేఖర్ ముందుండి కొనసాగుతున్నారు.

## సామాజిక సేవతో మరింత ముందడుగు

తండ్రి ఈరావత్రి రాందాస్ పేరుతో మొదలుపెట్టిన ఈఆర్ ఫౌండేషన్ సేవలు విస్తృతం అవుతున్నాయి.తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో ఉత్తములను తీర్చిదిద్దారు. పద్మశాలి కుటుంబంలో జన్మించి,తండ్రిని రోల్ మోడల్‌గా తీసుకొని చార్టెడ్ అకౌంట్ వృత్తిలో వృద్ధిలోకి వచ్చి ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఈరావత్రి రాజశేఖర్ స్థిరపడ్డారు. విద్య,వైద్యం, వృద్ధులకు, నిరుపేదలకు సహాయం సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకు రావడానికి ఆయన కృషి చేస్తున్నారు.

